UTF
# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ–520002
ఇ–మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

**Shaik Sabjee** 9440016343

**P. Babu Reddy** 9490300650

తేది: 21.07.2020

## తాజా సమాచారం

యుటియఫ్ చేపట్టిన పాఠశాలల సర్వే రిపోర్ట్ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ గారికి అందజేసిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి. మనోహర్‌కుమార్.

- విద్యా వ్యవస్థ కోసం బాధ్యతగా విద్యా రంగానికి ఉపయోగపడే ఈ సర్వే చేసినందులకు యుటియఫ్‌ని మంత్రి గారు అభినందించారు.
- విద్యార్థుల కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని, ట్యాబ్‌లు అందజేసే విషయం కూడా పరిశీలిస్తామని అన్నారు. టీ.వీ. పాఠాల్లో నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా ....

నాడు–నేడు పాఠశాలల్లో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, 50 సం॥ వయస్సు దాటిన వారికి, మహిళలకు మినహాయింపు ఇవ్వాలని మంత్రి గారిని కోరడమైనది. అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపడతామని తెలియజేశారు.

రాష్ట్రంలోని అన్ని మండలాల్లో, పట్టణాల్లో జిల్లా పరిషత్, మున్సిపల్, ప్రభుత్వ, ఎయిడెడ్ యాజమాన్యాల్లో 500 రోల్ దాటిన పాఠశాలల్లో, అవి లేకుంటే మండలంలో ఎక్కువ రోల్ కల్గిన పాఠశాలల్లో, ఐటిడిఏ యాజమాన్యంలో 300 రోల్ దాటిన ఆశ్రమ పాఠశాలల్లో జూనియర్ కాలేజీలు ప్రారంభించాలని మంత్రిగారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

- బదిలీలపై త్వరలో షెడ్యూల్ ప్రకటిస్తామని వారు తెలిపారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి